

సూర్యాపేట మార్కెట్ యార్డులో రైతుల ఆందోళన

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 30 అక్టోబరు , 2026 | పేజీలు : 7

నిడమనూరు మార్కెట్ పీఠం ఎవరికి దక్కేను?

త్రిపురారం నుంచి ముగ్గురు బిసి నేతల పోటాపోటీ

జానారెడ్డి ఆశీస్సుల కోసం ఎదురుచూపులు..అధిష్ఠానం నిర్ణయంపై ఉత్కంఠ!









ప్రజాపక్షం/త్రిపురారం: నాగార్జున సాగర్ నియోజకవర్గంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది.మార్కెట్ కమిటీ ప్రస్తుత పాలకవర్గం గడువు ముగియడంతో కొత్త పాలకవర్గం ఏర్పాటు,చైర్మన్ పదవి ఎవరిని వరించనుందనే అంశంపై కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్ర చర్చ సాగుతోంది. గతంలో చైర్మన్ పదవి నిడమనూరు మండలానికి,వైస్ చైర్మన్ పదవి త్రిపురారం మండలానికి దక్కగా ఈసారి చైర్మన్ పీఠం త్రిపురారం మండలానికి దక్కే అవకాశాలున్నాయనే ప్రచారం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.అందులోనూ ఈసారి బీసీ సామాజిక వర్గానికి అవకాశం కల్పించే అవకాశముందనే చర్చతో ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది.ముగ్గురు బీసీ నాయకులు చైర్మన్ పదవిని ఆశిస్తుండటంతో ఎవరికి అవకాశం దక్కుతుందన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పార్టీ కోసం చేసిన సేవలు, నాయకత్వంతో ఉన్న సంబంధాలు, సామాజిక సమీకరణాలు, స్థానికంగా ఉన్న పట్టుతోపాటు అధిష్ఠానం ఆశీస్సులు కీలకం కానున్నాయి. ముఖ్యంగా మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కుటుంబం ఆశీస్సులు ఎవరికి లభిస్తాయన్న అంశం ఈ పోటీలో ప్రాధాన్యత సంతరించుకుంది.

బరిలో ముగ్గురు.. ఎవరి బలం వారిదే

త్రిపురారం మండలానికి చెందిన బీసీ నాయకులు గోపగాని శ్రీనివాస్ (బాచి),గుండెబోయిన నగేష్ యాదవ్, కసిరెడ్డి నరేష్ పేర్లు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ముగ్గురికీ తమదైన రాజకీయ నేపథ్యం, అనుచరగణం ఉండటంతో కాంగ్రెస్ అధిష్ఠానం ఎవరికి మొగ్గుచూపుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

పార్టీ కష్టకాలం నుంచి పనిచేసిన గోపగాని శ్రీనివాస్

బాబుసాహెబ్‌పేట గ్రామానికి చెందిన గోపగాని శ్రీనివాస్ (బాచి) కాంగ్రెస్ (మిగతా 7లో)



కర్తవ్య నిర్వహణపై ఆకట్టుకున్న లఘు నాటిక

జలసిరి కార్యక్రమం ప్రాధాన్యాన్ని చాటిన ఉద్యోగులు

ప్రజాపక్షం/నకిరేకల్: ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించి,ప్రజలకు సమర్థవంతమైన సేవలందించాలనే సందేశంతో రూపొందించిన కర్తవ్య నిర్వహణ లఘు నాటిక రవీంద్రభారతిలో ఆకట్టుకుంది.తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల ఆధ్వర్యంలో ప్రదర్శించిన ఈ నాటికలో విధి నిర్వహణ ప్రాధాన్యాన్ని సామాజిక, పౌరాణిక ఘట్టాల సమ్మేళనంతో చక్కగా ఆవిష్కరించారు.ఎల్‌నినో ఇతివృత్తాన్ని ఆధారంగా చేసుకుని సాంఘిక, పౌరాణిక, కల్పనాత్మక అంశాలతో నాటికను రూపొందించారు. దేవలోకం, యమలోకం, భూలోకంలోని పాత్రల ద్వారా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని నారదుడు బోధించే సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.దేవేంద్రుడు ఎల్‌నినోను సృష్టించడం, దాని వల్ల మానవులు ఎదుర్కొనే ఇబ్బందులు, నారదుడు యమధర్మరాజుకు సూచనలు చేయడం వంటి ఘట్టాలు ఆలోచింపజేశాయి. జలసిరి పనులను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా కరువు పరిస్థితులను అధిగమించవచ్చనే సందేశాన్ని అందించారు.

ఆధునిక అంశాలతో ఆద్యంతం ఆసక్తికరం

ప్రజావాణి,అంతర్జాల దృశ్యశ్రవణ మాధ్యమాలు,ప్రభుత్వ అధికారులు జారీ చేసే సంజాయిషీ నోటీసులు వంటి ఆధునిక అంశాలను పౌరాణిక కథనంలో మేళవించి హాస్యభరితంగా ప్రదర్శించారు.చివరులో దేవతలు,యమలోక,భూలోకవాసులంతా కలిసి తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న జలసిరి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పాట ద్వారా ప్రచారం చేయడం నాటికకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

నటీనటులు..పాత్రధారులు

నాటికకు నకిరేకల్ ఎంపీడీవో జి.ఎం.ఎస్ బ్రహ్మచారి రచన,దర్శకత్వం వహించడంతోపాటు నారదుడి పాత్రను పోషించారు. ఆహ్వాన బాధ్యతలను బి. పరమేశ్వర్ నిర్వహించారు.భూదేవిగా బి.వెంకట నాగమణి,దేవేంద్రుడిగా కె.నవీన్‌రెడ్డి,వరుణ దేవుడిగా కె.బాలాజీ, అగ్నిదేవుడిగా ఐ. గోవర్ధన్, యమధర్మరాజుగా యదగిరి,చిత్రగుప్తుడిగా కృష్ణ నటించారు.అప్సర గాయనిగా జి.నాగమణి,పి.నాగమణి,జి.గోపాలాచారి,జట్టి స్వరూప తదితరులు వివిధ పాత్రల్లో నటించి మెప్పించారు. విధి నిర్వహణలో కర్తవ్యపాలన,ప్రజాసేవ ప్రాధాన్యాన్ని చాటిన ఈ ప్రదర్శన ప్రేక్షకులను అలరించడంతోపాటు ఆలోచింపజేసింది.



శ్వేత స్వర్ణంపై ఎల్ నినో దెబ్బ

పెట్టుబడులు ఆవిరి.... అప్పుల ఊబిలో పత్తి రైతులు



ప్రజాపక్షం/మేళ్లచెరువు: ప్రస్తుత సాగుకాలంలో ఎల్‌నినో ప్రభావంతో మేళ్లచెరువు మండల పత్తి రైతులు తీవ్ర సంక్షోభంలో మునిగిపోయారు. వర్షాలు ముఖం చాటేయడం, ఎండల తీవ్రత విపరీతంగా పెరగడంతో పత్తి పంట దిగుబడి ఆశించిన స్థాయిలో రాక రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మొక్కల ఎదుగుదల లేక ఎకరాకు కనీసం మూడు, నాలుగు క్వింటాళ్ల దిగుబడి కూడా రావడంలేదని రైతులు వాపోయారు.

భారీగా పెరిగిన పెట్టుబడులు

ఈ ఏడాది మేళ్లచెరువు మండలంలో రైతులు అత్యధికంగా పత్తి పంటను సాగు చేశారు. భూమిని దున్నడం మొదలుకొని పంట చేతికి వచ్చే వరకు ఎకరాకు సుమారు 40వేల రూపాయలకు పైనే పెట్టుబడి అయినట్లు రైతులు చెబుతున్నారు. అయితే ప్రస్తుత మార్కెట్ పరిస్థితిని చూస్తుంటే పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి వచ్చేలా కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశానికి రైతే వెన్నుముక అనే మాటలు కేవలం ఉపన్యాసాలకు పరిమితం అవుతున్నాయని క్షేత్రస్థాయిలో పరిస్థితి దానికి పూర్తిగా విరుద్ధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కలిసిరాని కాలం.... అదనపు ఖర్చులు....

ఈ ఏడాది తొలకరి వర్షాలకు విత్తనాలు వేసినప్పటికీ ఆ తర్వాత వర్షాలు పడకపోవడంతో అవి మొలకెత్తకుండానే నేలలోనే మాడిపోయాయి. దీనివల్ల ఎకరాకు పదివేల రూపాయల చొప్పున ఖర్చు చేసి రెండోసారి మరికొన్ని చోట్ల మూడోసారి కూడా విత్తనాలు వేయాల్సి వచ్చిందని రైతులు అంటున్నారు. దీనికి తోడు కూలీల ఖర్చులు కూడా భారీగా పెరిగాయి. పత్తి తీయడం కోసం ఒక్కొక్క మనిషికి 250 నుంచి 350 రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇంకా ఎరువులు, పురుగుమందుల కోసం ఖర్చులు అదనపు భారంగా మారాయని పేర్కొంటున్నారు. కౌలు రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు.

దిక్కుతోచని స్థితిలో రైతాంగం

వ్యాపారులు కింటాకు ఎనిమిదివేల రూపాయల చొప్పున మాత్రమే ధర ఇస్తామని చెబుతుండటంతో ఎకరాకు నాలుగు క్వింటాల చొప్పున దిగుబడి వచ్చిన పరిస్థితులలో పెట్టుబడి ఖర్చులు కూడా ఎలా రాబట్టుకోవాల తెలియక రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. పెరిగిన ఖర్చులు అప్పుల భారాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కనీసం 9500 మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

తుపాన్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాపక్షం/నేరేడుచర్ల: అర్నాబ్ తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాళ్ల ధనుంజయనాయుడు కోరారు. గురువారం నేరేడుచర్లలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్, మండల అధ్యక్షులు కత్తి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి విడుదల చేసిన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అకాల వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో కోతకు వచ్చిన వరి పంట నేలవాలిందని, కోసిన ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, నష్టాన్ని అంచనావేసి తగిన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ



ప్రజాపక్షం/గరిడేపల్లి: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజీగౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామంలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పేద మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కల నిజం చేస్తున్న ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునిత, మాజీ ఎంపిటిసి బల్గూరి సందీప్, శంభయ్య, గుండు గురవయ్య, గండు నరేష్, గుండు నర్సింహా, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి పార్టీ అండ

ప్రజాపక్షం/మోతె : ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రానికి చెందిన పలు కుటుంబాలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధితో ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోవడం బాధాకరమే అయిన కుటుంబానికి అండగా నిలిచే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని కార్యకర్తలు ఎవరూ అధైర్య పడవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు వెంకన్న, ఉపేందర్, గంగాధర్, ఉమేష్, కోటి, చంటి, లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.



నాణ్యతా ప్రమాణాలతో సిసి రోడ్డు నిర్మాణాలు

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టణంలోని ప్రతి వార్డులోనూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను ఎలాంటి రాజీ లేకుండా నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని బంగారుగడ్డ 29వ వార్డు ప్రాంగణంలో స్థానిక ప్రజల సౌకర్యార్థం నూతనంగా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వార్డు పరిధిలో మురుగునీటి పారుదల వ్యవస్థను పునర్నిర్మించడంతో పాటు రహదారి సౌకర్యాలను మెరుగుపరిచి నివాసితుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. పట్టణంలో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ డ్రైనేజీలు, అంతర్గత సీసీ రహదారులు, తాగునీటి సరఫరా వ్యవస్థల మెరుగుదలకు ప్రత్యేక నిధులు కేటాయించి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. కాంట్రాక్టర్లు, పర్యవేక్షణ అధికారులు నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, పనుల్లో ఆలస్యం వహిస్తే సహించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధాబాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, 29వ వార్డు కౌన్సిలర్ జావీద్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పట్టణ నాయకులు, మున్సిపల్ అధికారులు, స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యం



ప్రజాపక్షం/నూర్యాపేట టౌన్ : పట్టణంలో ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థతోపాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కౌన్సిలర్ జ్యోతిశ్రీవిద్య కరుణాకర్ 35వ వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు, డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేసి మాట్లాడారు. వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతూ మెరుగైన జీవన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీఉల్లా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుకు గడువు కొద్ది రోజులు మాత్రమే ఉన్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలని నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. గురువారం మిర్యాలగూడ మండల పరిధిలోని తడకమళ్ల, తక్కెళ్లపాడు, ఉట్లపల్లి, కాల్వపల్లి, కాల్వపల్లి తండా గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఇంటింటికీ తిరుగుతూ పట్టభద్రులను నేరుగా కలుసుకుని ఓటు హక్కు నమోదు ప్రాధాన్యతను వివరించారు. దరఖాస్తు గడువు ముగియకముందే అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో ఫారమ్ 18 భర్తీ చేసి ఓటర్లుగా నమోదు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, జిల్లా రైతుబంధు సమితి సభ్యులు చౌగాని భిక్షంగౌడ్, మాజీ ఎంపీపీ అమరావతి సైదులు, ఊట్లపల్లి సర్పంచ్ శేఖర్‌రావు, కాల్వపల్లి మాజీ ఎంపీటీసీలు జెట్టి లింగయ్యాదవ్, తలకొప్పుల సైదులు, మాజీ సర్పంచ్ రామరాజు, ఊట్లపల్లి ఉప సర్పంచ్ మాతంగి రవి, నాయకులు చెన్నబోయిన వీరయ్య, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



ప్రజాపక్షం/గరిడేపల్లి: బంగాళాఖాతంలో ఏర్పడిన పెనుతుఫాన్ వల్ల, వరి పంట చేతికి వచ్చే సమయంలో భారీ వర్షాలు, తీవ్రమైన గాలి వల్ల వరిపొలాలు మొత్తం పడిపోయి, రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయి ఉన్నారని, ప్రభుత్వం వెంటనే అధికారులతో సర్వే చేయించి నష్టపోయిన రైతులకు ఆర్థికసాయం అందించి రైతులను ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల పరిధిలోని గానుగబండ గ్రామంలో తుఫాన్ కారణంగా నష్టపోయిన వరి పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్నినో కారణంగా వాతావరణంలో మార్పులు వచ్చిసాగునీటి కోసం, విద్యుత్ కోసం రైతులు ఇబ్బందులను ఎదుర్కొని, ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి వ్యవసాయ పెట్టుబడులకు పైసలు లేక వడ్డీలకు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంట పండించుకొని, ఇంకో 15 రోజుల్లో పంట చేతికి వస్తుందనే తరుణంలో అనుకోకుండా తుఫాన్ వల్ల మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వరి పంటలు నేలకొరిగి కిందపడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, కట్టా నర్సింహారావు, పంగ గోవిందు, చిక్కుళ్ల సైదులు, పోకల ఆంజనేయులు, మొండె వెంకన్న, సైదులు, ఈశ్వరచారి పాల్గొన్నారు.

నవంబర్ 4న బహిరంగ వేలం

ప్రజాపక్షం/నూర్యాపేట కలెక్టరేట్ : జిల్లా పోలీస్ శాఖలో నిరుపయోగంగా ఉన్న వివిధ రకాల వస్తువులను నవంబర్ 4న బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు జిల్లా ఎస్పి కె. నరసింహ తెలిపారు. పోలీసు కార్యాలయాల్లో నిరుపయోగ వస్తువులను నిబంధనల ప్రకారం వేలం వేయాలని నిర్ణయించినట్లు వివరించారు. ఈ వేలంలో టెంట్ సామాగ్రి, ఫైబర్ ప్లాస్టిక్ సామాగ్రి, ఇనుప సామాగ్రి, ఎలక్ట్రానిక్ పరికరాలు తదితర పనికిరాని వస్తువులు ఉన్నట్లు తెలిపారు. వేలం నవంబర్ 4న ఉదయం 11 గంటలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీ సమీపంలో ఉన్న పాత ఎస్పి కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల వారు వేలం ప్రక్రియలో పాల్గొని, సంబంధిత నిబంధనల ప్రకారం వస్తువులను కొనుగోలు చేసుకోవచ్చని సూచించారు. వివరాలకు రిజర్వ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ 8712686018 సంప్రదించాలన్నారు.

ఎమ్మెల్సీ ఓట్లను ఎక్కువ మొత్తంలో నమోదు చేయాలి



ప్రజాపక్షం/నడిగూడెం: ఎమ్మెల్సీ ఓట్లను ఎక్కువ మొత్తంలో నమోదు చేయాలని ఎమ్మెల్సీ బిఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ ఇన్ఛార్జి తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. గురువారం నాటికి 1299 ఎమ్మెల్సీ ఓట్లు నమోదు కాగా బిఆర్ఎస్ కోఆర్డినేటర్లు బిఆర్ఎస్ యాప్ ద్వారా 917 ఓట్లను నమోదు చేశారని, ఇంకా ఎక్కువ మొత్తంలో నమోదు చేసి బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి గెలుపుకు పాటుపడాలని కోఆర్డినేటర్ లకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను, నిరుద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటి సభ్యులు అనంతుల ఆంజనేయులు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు సుంకర అజయ్‌కుమార్, ఉపేందర్, నర్సింహారావు, భువనగిరి ఉపేందర్, కాసాని ఉపేందర్, దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యతో పాటు సామాజిక అవగాహన

ప్రజాపక్షం/నేరేడుచర్ల: విద్యార్థులు విద్యతో పాటు దేశ సేవలో భాగస్వాములై, సామాజిక అంశాలపై అవగాహన ఉలిగి ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మద్ది మడుగు సైదులు అన్నారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మేరా యువ భారత్ ట్రస్టు ఆధ్వర్యంలో సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం నవంబర్ 4న సూర్యాపేట ఎస్వీ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్న వన్ నేషన్ వన్ ఎలక్షన్ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రణతి, ఎల్ఎన్‌రావు, వెంకన్న, శ్రీనివాసులు, సునీత, ప్రసాద్, అంజయ్య, నర్సింహాచారి, గణేష్, వీరు, వెన్నెల, జానకిరామ్‌రెడ్డి పాల్గొన్నారు.





బీమా సేవలను ప్రజలకు విస్తృతంగా చేరువ చేయాలి

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ ‌: ప్రజలకు భీమా సేవలను విస్తృతంగా చేరువ చేయాలని హైదరాబాద్ రీజినల్ ఆఫీస్ డిప్యూటి జనరల్ మేనేజర్ సి.ఎల్. గిరిధర్, రీజినల్ మేనేజర్ యం. విష్ణువర్ధన్‌లు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ది ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, సూర్యాపేట శాఖ నూతన కార్యాలయాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. నూతన కార్యాలయం ద్వారా వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శాఖ ఉద్యోగులు, ఇన్సూరెన్స్ ఏజెంట్లు పాల్గొన్నారు.

పార్టీ ఎల్లప్పుడూ అండ



ప్రజాపక్షం/పెన్‌పహాడ్ ‌: కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అనిరెడ్డిగూడెం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముదిరెడ్డి రంగారెడ్డి, ఎల్లారెడ్డిల మాతృమూర్తి జానకమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రజాసంఘాలు బలపర్చిన అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ ‌: ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ప్రజాసంఘాలు బలపర్చిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొల్లి సత్యనారాయణకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నర్సింహా రెడ్డి భవన్‌లో ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పిడిఎఫ్ అభ్యర్థి గత 42 సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాస్‌లైన్ జిల్లా నాయకులు ఎర్ర అఖిల్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు, కోట గోపి, ప్రజాసంఘాల బాధ్యులు వెల్పుల వెంకన్న, నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, మేకనబోయిన శేఖర్ పాల్గొన్నారు.



కట్టంగూరును కరువు మండలంగా ప్రకటించాలి



ప్రభుత్వ విప్ వేముల వీరేశానికి వినతి

ప్రజాపక్షం/నకిరేకల్ : వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోయి రైతులు,కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున కట్టంగూరు మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు కోరారు.ఈ మేరకు ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశానికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన కరువు మండలాల జాబితాలో కట్టంగూరుకు చోటు కల్పించకపోవడం విచారకరమన్నారు. అధికారులు వెంటనే క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎండిపోయిన పంటలను, తీవ్ర రూపు దాల్చిన అనావృష్టి పరిస్థితులను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జి రవి,మాజీ సర్పంచ్ గద్దపాటి దానయ్య,నాయకులు బూరుగు సత్తయ్య,కొని యాద గిరిరెడ్డి,పెరక శీను,చింతల అంజయ్య,సముద్రాల సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

అనుకున్నదొక్కటి..అయ్యిందొక్కటి!

దసరా వేళ గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు
ఫొటోలు వైరల్..కేసు నమోదు..
రివాల్వర్,బుల్లెట్లు స్వాధీనం



ప్రజాపక్షం/నకిరేకల్ : పండుగ వేళ ఆర్భాటం కోసం చేసిన కాల్పులు చివరకు పోలీసు కేసుకు దారి తీశాయి. ఆత్మరక్షణ కోసం వినియోగించాల్సిన తుపాకీతో గాల్లోకి కాల్పులు జరపడం వివాదాస్పదమైంది. దసరా సందర్భంగా లైసెన్స్‌డ్ రివాల్వర్‌తో మూడు రౌండ్లు కాల్పులు జరిపిన ఘటనకు సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. రివాల్వర్‌తో పాటు బుల్లెట్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.గ్రామంలో దసరా పండుగ సందర్భంగా శమీపూజ రోజున బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ చింతల సోమయ్య తన వద్ద ఉన్న లైసెన్స్‌డ్ రివాల్వర్‌తో గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపినట్లు సమాచారం. వందలాది మంది ప్రజలు ఉన్న సమయంలో ఈ ఘటన జరిగినట్లు తెలిసింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఈ వ్యవహారం పోలీసుల దృష్టికి చేరింది.ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి చేరడంతో పోలీసు శాఖ సీరియస్‌గా తీసుకున్నట్లు తెలిసింది.ఘటనకు సంబంధించిన సమాచారం సామాజిక మాధ్యమాల ద్వారా అధికారులకు చేరిందా లేక ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఫిర్యాదు చేశారా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే కేసు నమోదు చేసి,రివాల్వర్‌తో పాటు బుల్లెట్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ ఘటనపై నకిరేకల్ పట్టణ సీఐ హరిబాబును వివరణ కోరగా,దసరా పండుగ సందర్భంగా కాల్పులు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇందుకు సంబంధించిన ఫొటో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో కేసు నమోదు చేసి,రివాల్వర్‌తో పాటు బుల్లెట్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు వెల్లడించారు.

నేడు కళాభారతిలో ఎల్ నినో ప్రణాళిక సమావేశం

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్ నీనో ప్రభావం ఉపశమన కార్యాచరణ ప్రణాళికపై మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గ స్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మ తెలిపారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని కళాభారతి ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు ఈ సమావేశం ప్రారంభమవుతుందని వివరించారు. ఈ కీలక సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ జే. శ్రీనివాస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎన్. ప్రేంకరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి కిషోర్ హాజరవుతారని పేర్కొన్నారు.అలాగే విద్యుత్, పంచాయతీ రాజ్, ఆర్డబ్లుఎస్, నీటిపారుదల, ఆర్ అండ్ బి, ప్రజారోగ్య శాఖ, భూగర్భజలాల సూపరింటెండెంటింగ్ ఇంజనీర్లు, నియోజకవర్గాల స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్ మరియు మండల స్థాయి అధికారులు ఈ భేటీలో పాల్గొంటారని చెప్పారు. అన్ని శాఖల అధికారులు, గ్రామాల సర్పంచులు, గ్రామ స్థాయి యంత్రాంగం తప్పక హాజరై ఎల్ నీనో పరిస్థితులను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై దిశానిర్దేశం పొందాలని సూచించారు. తాగునీరు, వ్యవసాయం, ప్రజారోగ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు వెల్లడించారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్



ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వంగాల గ్రామంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య సహకారంతో ఆంజనేయ స్వామి గుడి నుండి దర్గా వరకు మంజూరు అయిన సిసి రోడ్డు నిర్మాణ పనులను గురువారం గ్రామ సర్పంచ్ చిప్పలపల్లి యాదమ్మ నర్సింహా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య సహకారంతో రాబోయే రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దశరథ గుప్త, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఓటు నమోదు చేసుకోవాలి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :వరంగల్,ఖమ్మం,నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు పిలుపునిచ్చారు.గురువారం పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం ముఖ్య నాయకులు,ఉద్యోగులు,విశ్రాంత ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చక్రహరి రామరాజు మాట్లాడుతూ నవంబర్ 6వ తేదీ చివరి గడువుగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ,బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్,సీనియర్ ఉపాధ్యక్షులు కేశబోయిన శంకర్ ముదిరాజ్,కంది సూర్యనారాయణ,నాగులపల్లి శ్యాంసుందర్,పి.గోవర్ధన్ గౌడ్,కొల్లోజు పుల్లయ్యచారి,కాసోజు శంకరాచారి,వి.ఎన్.చారి,చొల్లేటి రమేష్ పాల్గొన్నారు.

సమూహ యూత్ లిటరరీ ఫస్ట్ పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : యువతలో సాహిత్యాభిరుచి,సృజనాత్మకత,భావవ్యక్తీకరణను పెంపొందించడంలో సాహిత్య వేదికలు కీలకమని సమూహ జిల్లా కన్వీనర్ ప్రభాకర్ కస్తూరి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సమక్షంలో ప్రముఖ రచయిత డాక్టర్ సుంకిరెడ్డి నారాయణ రెడ్డి ఈనెల 31వ తేదీ శనివారం హైదరాబాద్‌లోని వీర నారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న సమూహ యూత్ లిటరరీ ఫస్ట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో సాహిత్యాభిరుచి,సృజనాత్మకత,భావవ్యక్తీకరణను పెంపొందించడంలో ఇటువంటి సాహిత్య వేదికలు కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పగడాల నాగేందర్,మోత్కూరు శ్రీనివాస్,సందేనబోయిన ప్రభాకర్,డాక్టర్ టంగుటూరి సైదులు,దండి అంజయ్య, మామిడి లింగస్వామి,కట్ట శ్రవణ్ కుమార్,వనజ,బి.చిట్టెమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

బిసి సభ్యులకు ఘనంగా సన్మానం

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : పట్టణంలోని ఎస్‌పిటి మార్కెట్ లోగల బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయం లో గురువారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఇటీవల రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులుగా ఎన్నుకొనబడిన బీసీ ప్రతినిధులను రెడ్ క్రాస్ చైర్పర్సన్ డాక్టర్ హేమలత,ఉపాధ్యక్షులు శ్రీకాంత్,కార్యవర్గ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి,టి సుధారాణి, పరమాత్మ, గుంటి రామకృష్ణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్‌పి యాదవ్,రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిఅల్లి వేణు యాదవ్,మామిడి పద్మ,వనం లలిత.భోనగిరి సురేందర్,కుకుడాల ఏడుకొండలు,తదితరులు పాల్గొన్నారు.





ముందస్తు ప్రణాళికతో సాగు

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా వ్యవసాయంలో ప్రతికూలతలను ఎదుర్కొనేలా రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని మండల వ్యవయ అధికారి జానకి రాములు రైతులకు సూచించారు. గురువారం వ్యవసాయ సిబ్బందితో కలిసి గాజీనగర్ గ్రామంలో రైతులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా జానకి రాములు మాట్లాడుతూ రైతులు వరి సాగు చేయకుండా తక్కువ నీటితో సాగు అయ్యే పంటలకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. శనగలు, పల్లిలు, పెసర్లు, మినుములు వంటి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూరులో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా మహాసభలు



ప్రజాపక్షం/నకిరేకల్ : టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఏడో మహాసభలు నవంబరు 1,2 తేదీల్లో కట్టంగూరు మండల కేంద్రంలోని బి.ఎన్. గౌడ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు కాశీమల్ల నాగయ్య తెలిపారు.ఉపాధ్యాయులు,ఉద్యోగులు,విద్యారంగ శ్రేయోభిలాషులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ,ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా సంఘం పని చేస్తోందన్నారు. పెండింగ్ డీఏలు విడుదల చేయాలని,పీఆర్‌సి ప్రకటించాలని,సీపీఎస్ రద్దు చేయాలని,ఆరోగ్య పథకం అమలు చేసి పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వంటేపాక రఘు, నాయకులు వీర్లపాటి గోపయ్య,చింత వీరభద్రయ్య,ఎ.యాదగిరి,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

భూ రీ-సర్వేను పరిశీలన

ప్రజాపక్షం/నాంపల్లి : మండలంలోని తిమ్మాపురం గ్రామ పరిధిలోని కుందేళ్ల తిమ్మగిరిలో గురువారం తహసీల్దార్ అంబటి ఆంజనేయులు భూ రీసర్వే చేపట్టారు.గ్రామంలోని సర్వే నంబర్ 53లో ఉన్న భూములను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.భూముల వివరాలను,రికార్డులను పరిశీలిస్తూ సర్వే ప్రక్రియను పర్యవేక్షించారు.భూ రీసర్వే ద్వారా భూములకు సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో స్పష్టంగా నిర్ధారిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల సర్వేయర్లు, జీపీఓ మనోహర్,రైతులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వంగాల గ్రామంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య సహకారంతో ఆంజనేయ స్వామి గుడి నుండి దర్గా వరకు మంజూరు అయిన సిసి రోడ్డు నిర్మాణ పనులను గురువారం గ్రామ సర్పంచ్ చిప్పలపల్లి యాదమ్మ నర్సింహా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య సహకారంతో రాబోయే రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దశరథ గుప్త, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వెల్మజాల గ్రామంలో గ్రామ సభ



ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామంలో గ్రామ సర్పంచ్ కురమిళ్ల కవిత శ్రీను ఆధ్వర్యంలో గురువారం గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు పాల్గొనగా సర్పంచ్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా గ్రామంలో మంచి నీటి సమస్య రాకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. అనంతరం ఇతర సమస్యలపై గ్రామ సభలో చర్చించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన కర్నె రేణుక గ్రామసభలో నిరుపేద కుటుంబానికి చెంది, గుడిసెలో ఉంటున్న తనకు ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ఇందిరమ్మ కమిటితో వాగ్వాదానికి దిగారు. నిరుపేదనైనా నాకు ఇళ్లు రాలేదని ఇండ్లు ఉండి దరఖాస్తు చేసుకున్న వారికి ఇళ్లు మంజూరు చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని వచ్చే టర్ములో ఇళ్ల మంజూరు చేస్తామని ఆమెకు తెలిపారు.

ఉపాధి హామీ పనులను పారదర్శకంగా నిర్వహించాలి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే ప్రతి పనినీ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడమే లక్ష్యంగా మేట్‌లకు పూర్తిస్థాయి శిక్షణ అందిస్తున్నామని అదనపు ప్రోగ్రామ్ అధికారి ఎల్.సూరానాయక్ తెలిపారు. గురువారం ఎంపీడీవో సూచనల మేరకు మండల పరిధిలోని ఉపాధి హామీ మేట్‌లకు ప్రత్యేక అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పనుల అమలు తీరు, కూలీల రోజువారీ హాజరు పక్కాగా నమోదు చేసే విధానంపై మేట్‌లకు సమగ్ర వివరణ ఇచ్చారు. కూలీలకు వేతనాల చెల్లింపులో ఎలాంటి వ్యత్యాసాలు రాకుండా ఉండేందుకు యాప్ ద్వారా డిజిటల్ హాజరు నమోదు ప్రక్రియను కచ్చితంగా పాటించాలని సూచించారు. గ్రామాల్లో అర్హులైన కూలీలందరికీ పని కల్పించడంతో పాటు పనుల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించాల్సిన బాధ్యత మేట్‌లపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రోగ్రామ్ అధికారులు, సాంకేతిక సహాయకులు, ఉపాధి హామీ సిబ్బంది, మండల పరిధిలోని మేట్‌లు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజులను బిసి -డి నుంచి 'బిసి ఎ' కు మార్చాలి



ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి : ముదిరాజులను బీసీ డీ నుంచి బిసి ఏ కు మార్చి భువనగిరి పట్టణంలో పండుగల సాయన్న ముదిరాజు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని భువనగిరి ముదిరాజ్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు ఎనబోయిన జహంగీర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నీలం శ్రీనివాస్ ముదిరాజు ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి అతిథి గృహంలో ముదిరాజుల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముదిరాజు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పండుగల సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహించడాన్ని మొదటి విజయంగా వర్ణించారు. ముదిరాజుల ఏకైక కోరిక బీసీ డీ నుంచి బిసి ఏ కు మార్చాలన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు పెంట నరసింహ ముదిరాజు, జిల్లా నాయకులు కుక్కుదువు సోమయ్య, మాజీ జిల్లా రైతు సమితి అధ్యక్షులు కొల్పుల అమరేందర్, ఇట్టబోయిన గోపాల్, సాధు విజయకుమార్, ప్రముఖ వ్యాపారవేత్త దిడ్డి కాడి నర్సింగరావు, కౌన్సిలర్లు నాయిని పూర్ణచందర్, గుర్రాల శ్రీనివాస్, తుమ్మల నాగేష్, నాయకులు తుమ్మల పాండు, పిట్టల బాలరాజు, భగత్, బిస్కుంట్ల సత్యనారాయణ, మాటూరు అశోక్, మాటూరు బాలేశ్వర్, జంగిటి రవి, గోరింకల శివ శంకర్, కుక్కుదువు కృష్ణ, మొలకల సత్యనారాయణ, ఉడత భాస్కర్, సిద్దంకి కోటయ్య, కస్తూరి పాండు, శాగంటి నరసింహ, గుర్రాల మల్లేశ్, కాలభైరవ, యాట కుమార్, డొప్ప వెంకటేష్, కనక బాలరాజు, శివ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయ అవగాహన సదస్సు



ప్రజాపక్షం /రామన్నపేట: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని మదర్ థెరిసా హైస్కూల్ ఆవరణలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సురక్ష బచ్పన్ అభియాన్ బాలల హక్కులు, పొక్సో చట్టం2012 అనే అంశంపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నప్పటి నుంచే తమ హక్కులు, చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, బాలల భద్రత అనేది సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం,'గుడ్ టచ్ బ్యాడ్ టచ్', బాలల హక్కులు,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన గురించి విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఇంటర్నెట్, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆపద సమయంలో, న్యాయ సహాయం కోసం చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ హెల్ప్‌లైన్ 112, న్యాయ సహాయం 15100 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ప్యానెల్ అడ్వకేట్ కూనూరు శ్రీనివాస్, అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యుడు కె. శ్రీశైలం, పారా లీగల్ వాలంటీర్ కె. యాదయ్య పాల్గొని విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మార్టిన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




బియ్యం ధరలను నియంత్రించాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: రైతుల నుంచి తక్కువ ధరకు ధాన్యం సేకరించి, అదే ధాన్యాన్ని బియ్యంగా మార్చి బహిరంగ మార్కెట్లో విపరీతమైన ధరలకు విక్రయిస్తున్న మిల్లర్ల తీరుపై ప్రభుత్వం తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు డిమాండ్ చేశారు. గురువారం మిర్యాలగూడ మండల పరిధిలోని ఆలగడప గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం నెలకొన్న క్లిష్ట పరిస్థితుల్లో అష్టకష్టాలు పడి పంట పండిస్తున్న రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు, మిల్లర్లు మాత్రం అన్నదాతలను నిలువుదోపిడీ చేయడం ఎంతమాత్రం సబబు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో క్వింటా ధాన్యానికి కేవలం రూ.2,300 మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేసిన మిల్లర్లు, అదే ధాన్యాన్ని ప్రాసెస్ చేసి నేడు క్వింటా బియ్యాన్ని రూ.10 వేలకు పైగా విక్రయించడం ఏ రకమైన న్యాయమని తీవ్రస్థాయిలో ప్రశ్నించారు.

జాతీయస్థాయి కథల పోటీలో తాటికల్ విద్యార్థిని ప్రతిభ

'కలుషిత ఆహారం' కథకు ఉత్తమ పురస్కారం



ప్రజాపక్షం/నకిరేకల్: జాతీయస్థాయి బాలల కథల పోటీలో తాటికల్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని సుంకర బోయిన సంజన ప్రతిభ చాటింది. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌కు చెందిన బాల చెలిమి సంస్థ నిర్వహించిన పోటీల్లో ఆమె రాసిన cకలుషిత ఆహారంe కథ ఉత్తమ కథగా ఎంపికైంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని 82 పాఠశాలల నుంచి 285 కథలు పోటీకి వచ్చాయి.ప్రముఖ బాలసాహితీవేత్తలు డాక్టర్ అమరవాది నీరజ, జొన్నలగడ్డ శ్యామల,కాంచనపల్లి వెంకటేశ్వర్లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి ఉత్తమ కథలను ఎంపిక చేశారు. ఈ విషయాన్ని నిర్వాహకులు డాక్టర్ ఎం. వేదకుమార్, గరిపల్లి అశోక్ తెలిపారు.విద్యార్థిని సంజనను నకిరేకల్ మండల విద్యాధికారి మేక నాగయ్య,గైడ్ టీచర్ డాక్టర్ సాగర్ల సత్తయ్య,పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ప్రజ్ఞాపురం వెంకన్న,ఉపాధ్యాయులు పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్ చంద్ర,మార్త రాములు, నర్రా వెంకట్‌రెడ్డి,లొట్లపల్లి కోటయ్య,నూకల జానయ్య, చింతమల్ల చరిష్మా తదితరులు అభినందించారు.

సాగు భూమి సంరక్షణపై అవగాహన

ప్రజాపక్షం/నాంపల్లి : ఎల్ నినో ప్రభావం వల్ల రైతులు యాసంగిలో వరి సాగు చేయవద్దని గ్రామ సర్పంచ్ కోరే దేవేంద్ర, వ్యవసాయ విస్తరణ అధికారి ఇండ్ల అసూష రైతులకు సూచించారు.గురువారం మండలంలోని చిట్టెంపాడు గ్రామంలో ఖేతీ బచావో అభియాన్ (సాగు భూమి సంరక్షణ కార్యక్రమం)లో భాగంగా రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలాలు తగ్గి సాగునీటి ప్రాజెక్టులలోకి నీరు చేరలేదని తెలిపారు. దీంతో విద్యుత్ ఉత్పత్తి కూడా తక్కువగా ఉండటంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.రైతులు వరి పంటను సాగు చేయకుండా, వరికి బదులుగా ఆరుతడి పంటలైన మినుములు,పెసర్లు,వేరుశనగ,జొన్నలు,కందులు వంటి స్వల్పకాలిక పంటలను సాగు చేయాలని సూచించారు. పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.





రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తాం

ప్రజాపక్షం/నకిరేకల్ : రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.నకిరేకల్ మండలం నెలిబండ గ్రామంలో ఎన్‌డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు,మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్త మంజుల మాధవరెడ్డి,సర్పంచి ఆడెపు రాఘవులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటలే వేయాలి

ప్రజాపక్షం/తిప్పర్తి : యాసంగి 2026 సీజన్లో రైతులు వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ ఆరుతడి పంటల సాగు వైపు మళ్లాలని మండల వ్యవసాయ అధికారి బి. సన్నీ రాజ్ సూచించారు.గురువారం ఎల్లమ్మగూడెం గ్రామంలో ఖేతీ బచావో అభియాన్ కార్యక్రమం కింద రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరికి బదులుగా కంది,పెసర,మినుము,బొబ్బెర,వేరుశనగ వంటి ఆరుతడి పంటలు వేసుకోవాలని కోరారు. ఎల్ నినో పరిస్థితుల ప్రభావం వల్ల వర్షాలు సరిగా కురవక భూగర్భ జలాలు అడుగంటిపోయాయని,కరెంటు హెచ్చుతగ్గుల వల్ల వ్యవసాయానికి నీరు అందక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఈఓ యాదగిరి,రైతులు గోవర్ధన్ రెడ్డి,కర్ణాకర్ రెడ్డి,నక్క యాదయ్య,ప్రభాకర్,ఏఓ,ఏఈఓలు పాల్గొన్నారు.

సాయిమందిరంలో పూజలు



ప్రజాపక్షం/కోదాడ రూరల్ : మండలంలోని నల్లబండ గూడెం రామాపురం క్రాస్ రోడ్డు సమీపంలో గల సాయి మందిరంలో ఆలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో భక్తులకు అన్నప్రసాదం అందిస్తున్నట్లు తెలిపారు. నల్లపాటి వెంకటేశ్వరరావు ఆదిలక్ష్మి దంపతులు తమ కుమార్తెలు మౌనిక, భవాని తేజ, కుమారుడు చైతన్య కృష్ణలు అన్నదానానికి సహకరించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సాయిశర్మ, మండల పార్టీ అధ్యక్షులు అలసకాని శరబేశ్వరరావు, రంగారావు, ఆది నారాయణ, రామారావు, నల్లపాటి లింగారావు, ఈదర వెంకటేశ్వర్లు, నరసింహారావు, గురువయ్య పాల్గొన్నారు.

ఎల్ నినోపై అవగాహన

ప్రజాపక్షం/మర్రిగూడ : మండలంలోని రామిరెడ్డిపల్లి గ్రామంలో గురువారం ఎల్ నినో ప్రభావంపై కళాకారుల బృందం ప్రజలకు అవగాహన కల్పించింది.గ్రామ సర్పంచ్ లప్పంగి నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో కళాకారులు ఎల్ నినో వల్ల జరిగే దుష్పరిణామాలను, దానిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సూచిస్తున్న మార్గదర్శకాలను పాటల రూపంలో,బుర్రకథ ద్వారా వివరించారు. రైతులు యాసంగిలో వరికి బదులుగా మినుము,పెసర,వేరుశనగ,జొన్న వంటి ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు.

భరోసా, షీ టీం కేంద్రాలను సందర్శించిన యునిసెఫ్ బాలల రక్షణ బృందం



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలీస్ భరోసా కేంద్రాన్ని యునిసెఫ్ బాలల రక్షణ బృందం చైల్డ్ ప్రొటెక్షన్ స్పెషలిస్ట్ సోనికుట్టి జార్జ్, టెక్నికల్ అడ్వైసర్ డాక్టర్ ఫిలిప్స్‌లు గురువారం సందర్శించి, కేంద్రం ద్వారా బాధితులకు అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు. అదనపు ఎస్పీ రవీంద్ర రెడ్డితో కలిసి భరోసా కేంద్రం, షీ టీం కార్యాలయాలను సందర్శించిన బృందం సభ్యులు, లైంగిక దాడుల్లో బాధితులుగా ఉన్న మహిళా, బాల బాధితులకు పోలీస్ మహిళా భరోసా కేంద్రం ద్వారా ఎలాంటి సేవలు అందిస్తున్నారు. బాధితులకు తక్షణ సహాయం ఎలా అందిస్తున్నారు. వారి రక్షణ, పునరావాసం కో సం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు అనే అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ భరోసా, షీ టీం బృందాలు మహిళా, బాలల రక్షణలో పటిష్టంగా పనిచేస్తున్నాయని తెలిపారు. బాధితులకు అవసరమైనప్పుడు కౌన్సిలింగ్, న్యాయపరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నామని తెలిపారు. బాధితుల పరిస్థితిని బట్టి వారికి అవసరమైన పునరావాసం కల్పించడం, అర్హులైన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్థిక సహాయం అందేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. భరోసా కేంద్రం నందు నిర్వహిస్తున్న రికార్డ్స్‌ను కౌన్సిలింగ్ విధానాన్ని పరిశీలించిన బృం దం భరోసా పనితీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీంద్ర రెడ్డితోపాటు భరోసా టీం ఎస్ఐ మౌనిక, షీ టీం ఎస్ఐ నీలిమ, యునిసెఫ్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

బోనమెత్తి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరసన



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు వినూత్నంగా బోనమెత్తి నిరసన తెలిపారు. నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె గురువారానికి 17వ రోజుకు చేరుకోవడంతో ఉద్యోగులు బోనాలు సమర్పించి తమ నిరసనను వ్యక్తం చేశారు. అమ్మవారికి బోనాలు సమర్పించి,తమ సమస్యలు త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలని వేడుకున్నారు.ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఎం మైక్రోబయాలజిస్ట్ ఉపేందర్,డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరినీ ఎలాంటి షరతులు లేకుండా క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు,ఆడియాలజిస్టులు గాలి రాంబాబు,అనిల్,సంతోష్,డాక్టర్ వెంకటేశం, దయానందం,తరాల సురేష్,ల్యాబ్ టెక్నీషియన్ మౌనిక,మల్లికార్జున్,నర్సింగ్ ఆఫీసర్లు,ఏఎన్ ఎంలు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థలలో ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేయాలి



ప్రజాపక్షం/హుజూర్‌నగర్: విద్యార్థులు తమ విద్యాభ్యాస సమయంలో ఎదుర్కొంటున్న సమస్యలను, బాధలను విద్యా సంస్థల యాజమాన్యాలకు వివరించడానికి ఆయా విద్యాసంస్థల్లో ఫిర్యాదుల, సలహాల బాక్సులను ఏర్పాటు చేయడం అత్యంత అవసరమని అదనపు జూనియర్ సివిల్ జడ్జి షేక్ అయేషా సరీన్ అభిప్రాయపడ్డారు. గురువారం స్థానిక శ్రీచైతన్య హైస్కూల్‌లో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో విద్యార్థులతో మాట్లాడారు. బాలికలు పాఠశాలకు వస్తున్న సమయంలో, పాఠశాలలో ఎవరైనా తమను లైంగికంగా వేధించినట్లయితే అట్టి విషయాన్ని ధైర్యంగా ఆ విద్యాసంస్థ యాజమాన్యానికి తెలియజేయాలేని వారు తాము ఎదుర్కొంటున్న సమస్యలను, బాధలను లిఖితపూర్వకంగా రాసి బాక్సులో వేసినట్లయితే యాజమాన్యం వాటి సారాంశాన్ని గ్రహించి సమస్య పరిష్కారానికి తగిన చట్టపరమైన చర్యను గైకొని విద్యార్థులకు రక్షణ కల్పించాలని ఆమె విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరమణారావు, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చనగాని మహేష్, భూక్య నగేష్‌రాథోడ్, న్యాయ, పోలీస్ శాఖ సిబ్బంది, న్యాయసేవాధికారి సంస్థ సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

మేళ్లచెరువు ప్రభుత్వ వైద్యశాల ఇన్‌ఛార్జిగా డాక్టర్ నిఖిల్ నిరూపమ్



ప్రజాపక్షం/మేళ్లచెరువు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇన్‌ఛార్జి వైద్యాధికారిగా డాక్టర్ నిఖిల్ నిరూపమ్ నియమితులయ్యారు. విధులకు ముందస్తు సమాచారం లేకుండా అనధికారికంగా గైర్హాజరవుతూ బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలపై ప్రస్తుత వైద్యాధికారి సుధాకర్ నాయక్ స్థానంలో ఉన్నతాధికారులు డాక్టర్ నిఖిల్ నిరూపమ్‌ను నియమించారు. రోగులకు వైద్యసేవలు అందించడంలో ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు కోదాడ డిప్యూటి డిఎంహెచ్‌వో అక్టోబర్ 28న ఈ బదిలీ ఉత్తర్వులను జారీ చేశారు. తదుపరి ప్రభుత్వ అదేశాలు వచ్చే వరకు డాక్టర్ నిఖిల్ నిరూపమ్ పూర్తి బాధ్యతలతో ఇన్‌ఛార్జిగా కొనసాగనున్నారు. ప్రస్తుతం గైర్హజరిలో ఉన్న డాక్టర్ సుధాకర్ నాయక్ తిరిగి విధుల్లో చేరాలంటే నేరుగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని కలిసి వివరణ ఇచ్చుకోవాల్సి ఉంటుంది. అనంతరం ఉన్నతాధికారుల మార్గదర్శకాల ఆధారంగానే ఆయన విధుల్లో చేరాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.



వేగవంతమైన ప్రపంచానికి ఇంటర్నెట్ వారధి

ప్రజాపక్షం/నకిరేకల్: ఇంటర్నెట్ ఆవిష్కరణతో ప్రపంచం వేగవంతంగా మారిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు ప్రొఫసర్ బెల్లి యాదయ్య అన్నారు. కళాశాలలో కంప్యూటర్ సైన్సు విభాగం ఆధ్వర్యంలో బెల్లీస్ ఎడ్యుకేర్ సౌజన్యంతో నిర్వహించిన అంతర్జాతీయ అంతర్జాల దినోత్సవానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు.మారుమూల ప్రాంతాలకు సైతం సమాచారాన్ని క్షణాల్లో చేరవేయడంలో అంతర్జాలం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ సందర్భంగా అంతర్జాల వినియోగంపై నిర్వహించిన ఆలోచనల పోటీ లో ప్రతిభ కనబరిచిన సౌజన్య, అరుణ్, రియాజ్,ప్రణీత్,శ్రీకర్,వెంకటేశ్‌లకు బెల్లీస్ ఎడ్యుకేర్ తరపున ప్రధానాచార్యులు యాదయ్య ప్రతిభా పారితోషికాలు అందజేశారు.ఈకార్యక్రమానికి కంప్యూటర్ సైన్సు విభాగాధిపతి జి.శ్రీనివాస్ సమన్వయకర్తగా వ్యవహరించారు.ఉప ప్రధానాచార్యులు నాగుతో పాటు అధ్యాపకులు ప్రవీణ్‌రెడ్డి,డాక్టర్ శ్రీనివాసాచారి,హరిత,మధుసూదన్‌రెడ్డి,డాక్టర్ శంకర్,నర్సింహాచారి, విద్యార్థులు పాల్గొన్నారు.

రుద్రవెల్లి బ్రిడ్జి నిర్మాణం కోసం ధర్నా



ప్రజాపక్షం/బీబీనగర్: ప్రజాపక్షం బీబీనగర్ మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో గత కొంతకాలంగా పెండింగ్లో ఉన్న బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ఓటుకూర్ అశోక్ కుమార్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారము రుద్రవెల్లి గ్రామంలో మండల పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుపై ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోవడం విచారకరమని ఎమ్మెల్యే గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని తక్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోనగిరి నదానందం గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు పాశం భాస్కర్, మాయ దశరథ , చంద్రశేఖర్, బోయపల్లి గోపాల్ రెడ్డి, గూడూరు నరోత్తం రెడ్డి, వింజమూరు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక గ్రామసభలు

ప్రజాపక్షం / రామన్నపేట: రామన్నపేట మండల పరిధిలోని బోగారం, ఇంద్రపాలనగరం, నిధాన్ పల్లి గ్రామ పంచాయతీలలో గురువారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. రాబోయే రోజుల్లో 'ఎల్నినో' ప్రభావం వలన కరువు తీవ్రత పెరిగే అవకాశం ఉండటంతో, తాగు,సాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడమే లక్ష్యంగా ఈ సమావేశాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రఫీ, అగ్రికల్చర్ ఆఫీసర్ వీజాజ్ ఖాన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు ఆశిష్, రాఘవ, ఏపీఓ పున్న వెంకటేశం బోగారం సర్పంచ్ కూనూరు సాయి కుమార్ గౌడ్, నిదాన్ పల్లి సర్పంచ్ నారపాక మాధవి యాదయ్య, ఇంద్రపాలనగరం ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి,పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, విబిజిరామ్జీ సిబ్బంది పాల్గొన్నారు.





మహిళా సమాఖ్య భవనం ప్రారంభం

ప్రజాపక్షం/దేవరకొండ; గ్రామాల అభివృద్ధి, మహిళా సంఘాల బలోపేతం, పేదల సొంతింటి కల సాకారం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం దేవరకొండ మండలం కొండభీమనపల్లి గ్రామంలో మహిళా సమాఖ్య భవనాన్ని దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్ ప్రారంభించి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం గిరిజానగర్ తండా గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఆలంపల్లి నర్సింహా, సురేష్ గౌడ్, శ్రీధర్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, రాంసింగ్, హరికృష్ణ, శ్రీను, బుజ్జిబాయి, హరిలాల్, రాజుగౌడ్, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చేతికొచ్చిన పంట నేలమట్టం



ప్రజాపక్షం/గరిడేపల్లి: ఆరుగాలం శ్రమించి, రెక్కల కష్టంతో సాగు చేసిన పంట చేతికొచ్చే సమయంలో గాలివాన రూపంలో ప్రకృతి విపత్తు రైతును తీవ్రంగా దెబ్బతిసింది. తుఫాన్ ప్రభావంతో వీచిన ఈదురుగాలులకు వరి పంట నేలకొరగడంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామానికి చెందిన దొంతిరెడ్డి లింగారెడ్డి తనకున్న ఏడు ఎకరాల పొలంలో వరిసాగు చేశాడు. పంట ఏపుగా పెరిగి కోతకు సిద్ధమవుతున్న తరుణంలో తుఫాన్ ప్రభావంతో గాలివాన వీచింది. దీంతో ఏడు ఎకర్లాని వరి పంట నేల కొరిగింది. పంటసాగుకోసం పెట్టుబడులు పెట్టి, నెలల తరబడి కష్టపడి పండించిన పంట చేతికందే సమయంలో నేలమట్టం కావడంతో లింగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించి, పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలు

ప్రజాపక్షం/చండూరుః ఎలనినో ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటుతున్న కారణంగా యాసంగిలో వరి పంటకు బదులుగా ఆరుతడిపంటలను సాగుచేయాలని చండూరు మండల వ్యవసాయాధికారి మల్లేశం రైతులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని దోనిపాముల గ్రామంలో జరిగిన ఖేతీ బచావో అభియాన్ ,పంటల వైవిధ్యీకరణ సమావేశానికి ఏఓ మల్లేశం హాజరై మాట్లాడుతూ ఎలనినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర కరువు ఛాయలు అమలుకున్నాయని దీని ప్రభావంతో ప్రభుత్వం చండూరు మండలాన్ని తీవ్ర కరువు మండలంగా ప్రకటించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పద్మజ, మాజీ సర్పంచ్ యాదయ్య , రామస్వామి, లింగస్వామి ,రైతులు పాల్గొన్నారు.



భక్తులకు మెరుగైన వసతుల కల్పనలో దేవస్థానం ముందంజ

ప్రజాపక్షం/నల్లగొండ(నార్కట్‌పల్లి): చెరువుగట్టు క్షేత్రానికి నానాటికీ భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా,వారికి మెరుగైన మౌలిక వసతులు కల్పించడంలో దేవస్థానం ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని ప్రభుత్వ విప్,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు.ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల సౌలభ్యం కోసం నూతనంగా నిర్మించిన సులభ్ కాంప్లెక్స్ను, అలాగే భక్తుల శ్రేయస్సు కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన వేద ఆశీర్వచనం నూతన సేవను గురువారం శాసనసభ్యులు వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి దేవస్థాన అర్చకులు,అధికారులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారి



ప్రత్యేక పూజల అనంతరం, వేద మంత్రోచ్ఛారణల నడుమ నూతన సేవలను,వసతులను భక్తులకు అంకితం చేశారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో దేవస్థాన పాలకమండలి చైర్మన్ వారాల రమేష్,దేవస్థాన కార్యనిర్వహణ అధికారి సల్వాది మోహన్ బాబు,ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు,వేద పండితులు,ప్రధాన అర్చకులు,దేవస్థాన సిబ్బంది, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణలో డిజిటల్ విప్లవం



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత పారదర్శకంగా,సమర్థవంతంగా చేపట్టేందుకు నగరపాలక సంస్థ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోందని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికుల హాజరు నమోదుకు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ఎఫ్‌ఆర్‌ఎస్ వాహనాల పనితీరు పర్యవేక్షణకు క్యూఆర్ కోడ్ ఆధారిత విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల హాజరును ఎఫ్‌ఆర్‌ఎస్ ద్వారా నమోదు చేయడం వల్ల విధులకు హాజరయ్యే సిబ్బంది వివరాల్లో పారదర్శకత పెరుగుతుందని, క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనుల నిర్వహణను మెరుగ్గా పర్యవేక్షించేందుకు వీలవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అఫ్రాఫ్ అలీ,కమిషనర్ బి.వంశీకృష్ణ, కార్పొరేటర్లు,మున్సిపల్ అధికారులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని సేకరించి కేటాయిస్తాం



ప్రజాపక్షం/త్రిపురారం: ప్రముఖుల విగ్రహాలకు మండల కేంద్రంలో అనుకూలంగా ఉన్న ప్రభుత్వ భూమిని సేకరించి కేటాయిస్తామని మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి అన్నారు.మాల మహానాడు,ఎంఆర్‌పిఎస్,బిజెపి ఆధ్వర్యంలో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రోడ్డు వెంట ఉన్న ప్రముఖుల విగ్రహాలను తొలగించి పక్కన పెట్టిన విగ్రహాలకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని ఎస్సీ కమిషన్ తో పాటు,జిల్లా కలెక్టర్ కు పలు మార్లు ఆశ్రయించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో మాల మహానాడు, ఎమ్మార్పీఎస్, బిజెపి నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఆర్ డి వో రమణారెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో ఎన్‌ఎస్పి కార్యాలయం ఆవరణలో అందుబాటులో ఉన్న భూమిపై ఎన్‌ఎస్పి అధికారులతో చర్చించి స్థలం కేటాయించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. అలాగే మండల కేంద్రంలో ఇనామీ భూములు ఏమైనా అనుకూలంగా ఉంటే రెవిన్యూ అధికారులతో సర్వే చేసి కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రమీల,ఎంపీడీవో విజయ కుమారి, ఎన్ ఎస్పి అధికారులు,స్థానిక సర్పంచ్ బైరం లక్ష్మి కృష్ణ,మాజీ ఎంపీపీ సలహాదారుడు అనుముల శ్రీనివాసరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కామర్ల జానయ్య,ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు మడుపు శ్రీనివాస్,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రమేష్.చిలుమల శ్రీనివాస్,కొల్లి రాము, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

నాడు ఇదే ఆసుపత్రిలో వైద్యుడిగా..

నేడు జిల్లా స్థాయి అధికారిగా తనిఖీ: డిసిహెచ్‌ఎస్ భాను ప్రసాద్ నాయక్



ప్రజాపక్షం/నందికొండ: గతంలో కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో వైద్యుడిగా,ఆర్ఎంవోగా,మెడికల్ సూపరింటెండెంట్‌గా సేవలందించిన డాక్టర్ భాను ప్రసాద్ నాయక్, ప్రస్తుతం జిల్లా స్థాయి అధికారిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం గురువారం అదే ఆసుపత్రిని తనిఖీ చేశారు.క్యాజువాలిటీ, సెంట్రల్ ల్యాబ్, ఎక్స్‌రే, ఫార్మసీ,గైనిక్,జనరల్, సర్జికల్ వార్డులు,ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించారు.సిబ్బంది హాజరు, సమయపాలన, క్రమశిక్షణపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.వార్డులను పరిశుభ్రంగా ఉంచాలని,ఆసుపత్రి సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి,ల్యాబ్ అడ్మినిస్ట్రేటర్ వాడపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో డాక్టర్ భాను ప్రసాద్ నాయక్‌ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఉన్నత బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని శ్రీధర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరికృష్ణ, ఆర్ఎంవో డాక్టర్ జయంత్ అభినందన,నర్సింగ్ సూపరింటెండెంట్ పాలిన,యూనియన్ బ్రాంచ్ అధ్యక్షురాలు పద్మజ,వైద్యులు,నర్సింగ్ సిబ్బంది, ల్యాబ్,ఫార్మసీ సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

ప్రజాపక్షం/రామన్నపేట: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రామన్న పేటలో గురువారం 2కె రన్ అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజరై రన్‌లో ముందుండి పాల్గొని పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు యువతలో సరికొత్త ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి, రామన్నపేట సీఐ ఎం.రవి, ఎస్ఐ జి. సతీష్, ఎక్సైజ్ సీఐ కె.ఏడుకొండలు, వలిగొండ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, ఆత్మకూరు (ఎం) ఎస్ఐ లక్ష్మీ నారాయణ, మోత్కూరు ఎస్ఐ సతీష్, స్థానిక కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యం



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ ః పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. గురువారం పట్టణంలోని 22వ వార్డు రాజీవ్‌నగర్‌లో కౌన్సిలర్ ఎల్గూరి అలివేలు చంటిబాబుతో కలిసి తండు అంజలి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్లులేని నిరుపేదలకు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్లు నాగుల వాసు, సునీల్ రెడ్డి పాల్గొన్నారు.

అంబేద్కర్ అభయహస్త పథకం ఏమైంది?

ప్రజాపక్షం/కోదాడ: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో చేవెళ్ల డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా మాదిగలకు అభయహస్తం పథకం కింద 12లక్షల రూపాయలు వెంటనే అందజేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతబాబు మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కోదాడ పట్టణంలోని నియోజకవర్గ ఇన్‌ఛార్జి బచ్చలకూర నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ బలోపేతానికి గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి కమిటీలు వేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అంబేద్కర్ అభయహస్తం పథకం అమలుకు కార్యచరణ రూపొందించాలని కోరారు. లేనిపక్షంలో మాదిగల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జి మేళ్లచెరువు ముక్కంటి ఆధ్వర్యంలో మండల కమిటిలను నియమించారు. కోదాడ మండల ఇన్‌ఛార్జిగా నార్కట్ల ప్రసాద్ మాదిగ, అనంతగిరి మండల ఇన్‌ఛార్జి కొత్తపల్లి శ్రీనివాస్, చిలుకూరు మండల ఇన్‌ఛార్జిగా బొల్లేపంగు రాజేష్, మునగాల మండల ఇన్‌ఛార్జిగా లంజపల్లి శ్రీనివాస్, నడిగూడెం మండల ఇన్‌ఛార్జిగా కొత్తపల్లి నరహరి లను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకుడు మేడి పాపన్న, బాణాల అబ్రహం, బొల్లెపంగు స్వామి, పిడమర్తి బాబురావు, ఏర్పుల చిన్ని, ముత్తయ్య పాల్గొన్నారు.





కెటిఆర్‌ను కలిసిన ఇండియా హ్యాండ్లూమ్ సొసైటీ న్యూఢిల్లీ బోర్డు ఆఫ్ డైరెక్టర్

ప్రజాపక్షం/చండూరు/గట్టుప్పలుః గట్టుప్పల చేనేత సహకార సంఘం చైర్మన్‌గా , ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ కో ఆపరేటివ్ సొసైటీ న్యూడిల్లీ బోర్డు ఆఫ్ డైరెక్టర్‌గా ఎన్నికైన కర్నాటి వజ్రమ్మవెంకటేశం గురువారం హైదరాబాద్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , మజీ మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలువడం జరిగింది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ కో ఆపరేటివ్ సొసైటీ న్యూడిల్లీ బోర్డు ఆఫ్ డైరెక్టర్‌గా ఎన్నికైన కర్నాటి వజ్రమ్మ వెంకటేశంను కేటీఆర్ శాలువాతో ఘనంగా సన్మానించి అభిందించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చండూరు మాజీ జడ్పిటిసి కర్నాటి వెంకటేశం , చేతన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వకొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్య విక్రయించాలి



ప్రజాపక్షం/ భూదాన్ పోచంపల్లి: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దనే రైతులు వరి ధాన్యాన్ని విక్రయించాలని జూలూరు సింగిల్ విండో చైర్మన్ కళ్లెం రాఘవరెడ్డి రైతులను కోరారు. గురువారం ఆయన పెదరావులపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు ధాన్య విక్రయించేంత వరకు ఆకాల వర్షాలకు తడిసిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నిర్ణయించిన మేరకు తేమ శాతం రాగానే వెంటనే ధాన్యాన్ని తూకం వేయడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. పోచంపల్లి పిఎసిఎస్ చైర్మన్ పాక మల్లేష్ యాదవ్ జూలూరు పిఎసిఎస్ వైస్ చైర్మన్ మక్తాల రమేష్ గౌడ్ సీనియర్ నాయకులు అంబరీష్ రెడ్డి సర్పంచ్ బాలకృష్ణ యాదవ్ , ప్రభాకర్, డైరెక్టర్లు ఇంచార్జ్ సీఈవో ఐతరాజు కిరణ్ రైతులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నవంబర్ 1,2 తేదీల్లో జిల్లా మహాసభలు

ప్రజాపక్షం/మర్రిగూడ : నవంబర్ 1,2 తేదీల్లో జరిగే టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మోడల్ స్కూల్‌లో వాల్ పోస్టర్,ఆహ్వాన పత్రికలను ఉపాధ్యాయుల చేత ఆవిష్కరింపజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పున్న కృష్ణయ్య మాట్లాడుతూ... కట్టంగూర్‌లో జరిగే మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఎన్.వెంకటయ్య,రజియుద్దీన్,పి.శ్రీనివాస్,కరుణాకర్ రెడ్డి,దోరతి, సబితా రెడ్డి, విజయ తదితరులు పాల్గొన్నారు.



డ్రగ్ రహిత సమాజం కోసం కృషి

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: రాష్ట్ర ప్రజల రాష్ట్ర ప్రజల శాంతిభద్రతల పరిరక్షణతో పాటు డ్రగ్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని డిఐజి జేవెల్ డేవిస్ పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. గురువారం ఆయన పోచంపల్లి పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలో భాగంగా స జిల్లా ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ తో కలిసి సందర్శించారు. డీఐజీకి పోలీసుల గౌరవ వందనాన్ని సమర్పించారు. ఎస్హెచ్ఓ జగన్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని పరిచయం చేశారు.అనంతరం పోలీస్ స్టేషన్ నిర్వహణ డైరీ, స్టేషన్ రికార్డులు, సిబ్బంది విధులు, వాహనాల నిర్వహణ, కోర్టు రికార్డులు, కేసులకు సంబంధించిన సాక్ష్యాధారాల సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ, క్రమశిక్షణతో పనిచేయాలని, కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రజలకు నాణ్యమైన పోలీస్ సేవలు అందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.పెండింగ్ కేసుల వివరాలు రికార్డులు డ్రంకెన్ డ్రైవ్ కేసులు అన్ని రకాల ఫైళ్లను పరిశీలించారు. ఈ తనిఖీలో చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి, రామన్నపేట సీఐ రవి, సీఐ మన్మథ రెడ్డి పోచంపల్లి ఎస్ఐ లైలా, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభుత్వ భూమిని సేకరించి కేటాయిస్తాం

ప్రజాపక్షం/త్రిపురారం: ప్రముఖుల విగ్రహాలకు మండల కేంద్రంలో అనుకూలంగా ఉన్న ప్రభుత్వ భూమిని సేకరించి కేటాయిస్తామని మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి అన్నారు.మాల మహానాడు, ఎంఆర్‌పిఎస్,బిజెపి ఆధ్వర్యంలో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రోడ్డు వెంట ఉన్న ప్రముఖుల విగ్రహాలను తొలగించి పక్కన పెట్టిన విగ్రహాలకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని ఎస్సీ కమిషన్ తో పాటు,జిల్లా కలెక్టర్ కు పలుమార్లు ఆశ్రయించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో మాల మహానాడు, ఎమ్మార్పీఎస్, బిజెపి నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఆర్ డి వో రమణారెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో ఎన్ఎస్పి కార్యాలయం ఆవరణలో అందుబాటులో ఉన్న భూమిపై ఎన్ఎస్పి అధికారులతో చర్చించి స్థలం కేటాయించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. అలాగే మండల కేంద్రంలో ఇనామీ భూములు ఏమైనా అనుకూలంగా ఉంటే రెవిన్యూ అధికారులతో సర్వే చేసి కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రమీల,ఎంపీడీవో విజయ కుమారి, ఎన్ఎస్పి అధికారులు,స్థానిక సర్పంచ్ బైరం లక్ష్మి కృష్ణ,మాజీ ఎంపీపీ సలహాదారుడు అనుముల శ్రీనివాస రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కామర్ల జానయ్య,ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు మడుపు శ్రీనివాస్,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రమేష్.చిలుమల శ్రీనివాస్,కొల్లి రాము, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యామ్నాయ పంటల సాగుతో అధిక లాభాలు



ప్రజాపక్షం/డిండి; రైతులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సేంద్రియ పంటల నిర్వహణకు అలవాటు పడాలని డిండి మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. గురువారం డిండి మండలం తెక్లాపూర్ రెవెన్యూ గ్రామ పరిధిలోని జాల్‌తండా గ్రామ పంచాయతీకి చెందిన వేవానంద్ నాయక్ సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని మండల వ్యవసాయ అధికారి రేహానా సందర్శించారు. ఈసందర్భంగా సేంద్రియ ఎరువుల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలు,నేల సారవంతత పెంపు, పర్యావరణ పరిరక్షణ గురించి ఇతర రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఏఈవో సాయితేజ, పిఏసిఎస్ సీఈవో అంతిరెడ్డి, ఎఫ్‌పివో, సీఈవో, రైతులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/మర్రిగూడ : ఎల్ నినో పరిస్థితులను సాకుగా చూపి రైతుల నుంచి స్వీయ ప్రకటన (సెల్ఫ్ డిక్లరేషన్) తీసుకోవడం రైతాంగాన్ని అవమానించడమేనని మాజీ మండల రైతుబంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇలాంటి షరతులు పెట్టడం మాని, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు రామిడి వెంకట రమణారెడ్డి,రాపోలు యాదగిరి,ఎండీ యాకుబ్,రామావత్ శ్రీను నాయక్,బూరుగు నాగరాజు,వట్టికోటి శేఖర్,కొండాపురం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ప్రస్తుతం నెలకొన్న వాతావరణ, భూగర్భ జల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతాంగం సాంప్రదాయ వరి పంటకు బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు కే.జగదీష్‌రెడ్డి సూచించారు. గురువారం మిర్యాలగూడ పట్టణ పరిధిలోని వివిధ విత్తన, ఎరువుల విక్రయ కేంద్రాలను వ్యవసాయ అధికారులతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు, విత్తన విక్రేతలు, వ్యవసాయ సిబ్బంది, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.







అక్రమ మైనింగ్‌ను పూర్తిగా నిలిపివేయాలి

ప్రజాపక్షం/దేవరకొండ; మండల పరిధిలోని కాచారం గ్రామంలో జరుగుతున్న అక్రమ మైనింగ్‌ను పూర్తిగా నిలిపి వేయాలని 18వ రోజు ధర్నా చేసి గ్రామస్తులు గురువారం దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ ను ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. కాచారం గ్రామంలో నెలకొల్పిన మైనింగ్ కారణంగా ప్రజలు, మూగ జీవాలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని , ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా నడుపుతున్న మైనింగ్‌ను నిలిపివేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో గ్రామ సర్పంచ్ ముదిగొండ శ్యామలయ్య, ఉప సర్పంచ్ పోతురాజు మల్లేష్, వార్డు సభ్యులు అరుణ, సాలయ్య, మహేష్, సరిత సైదులు, ముత్యం, లింగయ్య, జంగయ్య, రాములు, కృష్ణ, శ్రీను, అచ్చయ్య, చంద్రమౌళి, రాములు, సత్తమ్మ, కొండమ్మ, పార్వతమ్మ, సుషమ్మ, మదార్, లచ్చమ్మ, పెద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీస్సులు

ప్రజాపక్షం/నకిరేకల్ : మండలంలో ని గోరింకల పల్లి గ్రామానికి చెందిన ముచ్చపోతుల జానయ్య యాదవ్,నిర్మల దంపతుల కుమార్తె శివాని వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే దైద సుందరయ్య ఫౌండేషన్ చైర్మన్ దైద రవీందర్ హాజరయ్యారు.నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పల్‌రెడ్డి మహేందర్ రెడ్డి, బాలు,నాగయ్య,అంజి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎవరికి దక్కేను

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ అధికారంలో లేని సమయంలోనూ పార్టీలో కొనసాగుతూ తనదైన గుర్తింపు తెచ్చుకున్న నాయకుడిగా స్థానికంగా పేరుంది. ఆయన సతీమణి గోపగాని మాధవి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కొనసాగుతూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.పార్టీ అభివృద్ధికి కుటుంబ సమేతంగా కృషి చేస్తున్న నేపథ్యంలో శ్రీనివాస్‌కు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కుతుందనే ఆశాభావం ఆయన అనుచరుల్లో కనిపిస్తోంది.

యాదవ సామాజిక సమీకరణాలు..నగేష్‌కు కలిసొచ్చేనా

పెద్దదేవులపల్లికి చెందిన గుండెబోయిన నగేష్ యాదవ్ పేరు సైతం చైర్మన్ పదవి రేసులో బలంగా వినిపిస్తోంది. దివంగత మాజీ ఎమ్మెల్యే గుండెబోయిన రామ్మూర్తి యాదవ్ తనయుడిగా ఆయనకు రాజకీయ నేపథ్యం ఉంది.నాగార్జునసాగర్ నియోజకవర్గంలో యాదవ సామాజిక వర్గానికి గణనీయమైన ఓటు బలం ఉండటం నగేష్‌కు రాజకీయంగా కలిసివచ్చే అంశంగా భావిస్తున్నారు.సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని యాదవ సామాజిక వర్గానికి చెందిన నాయకుడికి అవకాశం కల్పిస్తే పార్టీకి రాజకీయంగా ప్రయోజనం ఉంటుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

జానారెడ్డి కుటుంబానికి విధేయుడు.. నరేష్‌కు కలిసొచ్చేనా

త్రిపురారం గ్రామానికి చెందిన కసిరెడ్డి నరేష్ సైతం చైర్మన్ పదవి కోసం గట్టిగా ప్రయత్నిస్తున్న ఆశావహుల్లో ఒకరు. విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితుడై, గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ రాజకీయంగా ఎదిగిన నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉంది. నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం కూడా ఆయనకు ఉంది.మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కుటుంబానికి నమ్మకమైన కార్యకర్తగా,నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డికి సన్నిహితుడిగా నరేష్‌కు పేరుందని ఆయన అనుచరులు చెబుతున్నారు.అయితే దీనిపై అధికారిక ధ్రువీకరణ లేదు. పార్టీ అధిష్ఠానం నిర్ణయమే అంతిమం కావడంతో నరేష్‌కు అవకాశం దక్కుతుందా..మొత్తానికి నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠం కోసం త్రిపురారం మండలంలో రాజకీయ వేడి పెరుగుతోంది. ఆశావహుల ప్రయత్నాలు ఒకవైపు..అధిష్ఠానం నిర్ణయం మరోవైపు చివరకు మార్కెట్ పీఠం ఎవరిని వరిస్తుందో తెలియాలంటే మరికొంతకాలం వేచి చూడాల్సిందే.